ప్రజాశక్తి
శనివారం 24 ఫిబ్రవరి 2024
5

తగ్గుతున్న గనుల ఆదాయం

అనకాపల్లి గనులు, భూగర్భశాఖ కార్యాలయం

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి : జిల్లాలో గనులు, భూగర్భ శాఖ ఆదాయం నిర్ధేశిత లక్ష్యాలకు తగినట్లు రావడంలేదు. అక్రమ తవ్వకాలు పెరగడంతో ప్రభుత్వ ఆదాయానికి చిల్లులు పడుతున్నాయి. 2019-20లో 80 శాతం ఆదాయంరాగా, ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు 31 నాటికి 66 శాతానికి పరిమితమైంది. మరో నెల రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి వచ్చే ఆదాయం అంతంతమాత్రంగానే ఉంటుంది. జిల్లాలో రంగురాళ్ల లీజులు 9, రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్, గ్రావెల్ లీజులు 252, కలర్ గ్రానైట్ లీజులు 72, లేటరైట్ లీజులు 5, క్వార్ట్జ్ లీజులు ఆరు ఉన్నాయి. ఈ లీజుల నుంచి రాయల్టీ, సీనరేజ్ కింద ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. గతేడాది కంటే ఈ ఏడాది ఇప్పటి వరకు ఒక శాతం ఆదాయం పెరిగింది. గత మూడేళ్లలో వచ్చే ఆదాయం కంటే ఈ ఏడాది ఆదాయం తక్కువగా ఉంది. వసూళ్లలో చూసినప్పుడు వచ్చే ఆదాయం పెరుగుతున్నప్పటికీ, నిర్ధేశిత లక్ష్యాలతో చూసినప్పుడు వెనుకబాటుతనం కనబడుతోంది.

లక్ష్యంలో 66 శాతానికి చేరిక

ఖనిజ అక్రమ రవాణాపై శాఖాపరమైన తనిఖీలు, విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ దాడులు నిర్వహించడంతో కొంత ఆదాయం వచ్చింది. అక్రమ తవ్వకాలను పూర్తిగా అరికట్టగలిగితే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఇంకా పెరగడానికి అవకాశముంది. రాజకీయ ఒత్తిళ్లతో శాఖపరమైన చర్యలు తీసుకోవడానికి ముందుకు వెళ్లలేకపోవడంతో నామమాత్రపు తనిఖీలకు అధికారులు పరిమితమవుతున్నారు. అపరాద రుసుము ద్వారా 2020-21లో రూ.40.72 లక్షలు, 2021-22లో రూ.1.59 కోట్లు, 2022-23లో రూ.90.71 లక్షలు, 2023-24లో డిసెంబరు 31 వరకు రూ.43.63 లక్షలు వసూలైంది.

నిర్ధేశిత లక్ష్యం, ఆదాయం సంవత్సలరాల వారీగా (కోట్లలో)

	2019-20	2020-21	2021-22	2022-23	2023-24
నిర్ధేశిత లక్ష్యం	32.45	81.00	115.55	114.79	137.83
వసూలు	26.03	66.08	81.94	75.03	91.12
శాతం	80	82	71	65	66

పోర్టులో శరవేగంగా పీపీపీ పనులు

ఎవర్‌సన్ మెరైన్‌కు ఈస్ట్ క్యూ 6 బెర్త్ అభివృద్ధి పనుల అప్పగింత

ప్రజాశక్తి -గ్రేటర్ విశాఖ బ్యూరో : విశాఖపట్నం పోర్టులో పీపీపీ ఏర్పాట్లు అంతిమ దశకు చేరుకున్నాయి. ఇప్పటికే 26 బెర్త్‌ల్లో సగానికి సగం పీపీపీలోకి వెళ్లగా తాజాగా మరికొన్నింటిపై పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన పోర్టు కార్యక్రమంలో ఆస్తుల ద్వారా విలువ పెంపొందించే విధానంలో పూర్తి లాండ్ లార్డ్ పోర్టుగా మారుతోందని చైర్మన్ వెల్లడించారు. పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ మీడియాకు శుక్రవారం వెల్లడించిన వివరాలాలు ఇలావున్నాయి... పోర్టు ఇన్నర్ హార్బర్‌లోని ఈక్యూ 6 బెర్త్‌ను అభివృద్ధి యాంత్రీకరణ చేయుటకు మెస్సర్స్ ఎవర్ సన్ మెరైన్ ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించింది. పీపీపీ విధానంలో ఈ పనులను సదరు సంస్థ చేపట్టనుంది. పోర్టు విభాగాధిపతులు, ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఆధ్వర్యాన శుక్రవారం పనులను అప్పగించారు. ఈ పనులు పూర్తి అయితే పోర్టు సరుకు రవాణాలో మరింత మెరుగుదల కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బెర్త్‌ల సామర్థ్యం పెంపు....

ప్రస్తుతం ఈ క్యూ 6బెర్త్ పాక్షిక యాంత్రీకరణతో ఉంది. దీని పొడవు 255 మీటర్లు. ప్రస్తుతం యాంత్రీకరణలో భాగంగా నూతనంగా 1500 టన్స్ పర్ అవర్ (హెచ్ఎంసి) సామర్థ్యం కలిగిన హార్బర్ మొబైల్ క్రేన్ 150 టన్నుల మొబైల్ హాపర్‌లతో పాటు క్రేన్‌లు లోడర్స్, ట్రక్స్, ఫోర్క్ లిఫ్ట్ వంటి ఇతర పరికరాలు అందుబాటు లోనికి వస్తాయి. 66.12 కోట్ల విలువైన ఈ ఆధునికీకరణ పనుల వల్ల ఈ క్యూ 6 బెర్త్ అన్ని రకాల సరుకు రవాణా చేసే సామర్థ్యంతో పాటు ఏడాదికి 2.62 మిలియన్ మెట్రిక్ సరుకును రవాణా చేసే సామర్థ్యానికి చేరుకోనుంది.

ఎవర్‌సన్ మెరైన్‌కు ఈస్ట్ క్యూ 6 బెర్త్ అభివృద్ధి పనులు అప్పగిస్తున్న పోర్టు చైర్మన్

బెర్త్‌ను ఆధునికరించడం ద్వారా 50000 డిడబ్ల్యూటి సామర్థ్యం, 200 మీటర్ల పొడవు 32 మీటర్ల భీమ్, 11.50 మీటర్ల డ్రాఫ్ట్‌తో నౌకలను హ్యాండిల్ చేసే అవకాశం కలుగుతుంది. హార్బర్ మొబైల్ క్రేన్ ఏర్పాటుతో కలిపి అన్ని పనులు పూర్తి చేసేందుకు పనులను అప్పగించిన నాటి నుంచి 15 నెలలలో సదరు సంస్థ పూర్తిచేయాల్సి ఉంటుంది. 30 ఏళ్ల వరకూ ఈ బెర్త్ నిర్వహణ సదరు సంస్థ పర్యవేక్షిస్తుంది. ఈ బెర్త్‌ను అభివద్ధి చేయడం ద్వారా 100 మందికి నేరుగా, మరికొంత మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది.

రేపు గ్రూప్ - 2 పరీక్ష

పారదర్శకంగా నిర్వహించాలి : జెసి

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సి) ఆదివారం నిర్వహించనున్న గ్రూప్ - 2 పరీక్షను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణపై రూట్ ఆఫీసర్లు (ఆర్వో), లైజన్ ఆఫీసర్లు (ఎల్ఓ), చీఫ్ సూపరింటెండెంట్లకు (సిఎస్) శుక్రవారంఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 25న జరిగే గ్రూప్-2 పరీక్షకు జిల్లాలో 47,491 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. 105 కేంద్రాల్లో పరీక్షలు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00గంట వరకు ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 29 మంది ఆర్ఓలు, 105 మంది ఎల్ఓలు, 105 మంది సిఎస్‌లను నియమించినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో ఆర్ఓ, ఎల్ఓ, సిఎస్‌లు ప్రధాన భూమిక పోషించాల్సి ఉందన్నారు. ఈ సారి ఎపిపిఎస్‌సి కొత్తగా కొన్ని మార్పులను తీసుకొచ్చిందని, వాటికి అనుగుణంగా అధికారులు నడుచుకోవాలని సూచించారు. ప్రతి కేంద్రంలో సిసి కెమెరాలు, ఫర్నిచర్, విద్యుత్, తాగునీరు తదితర ఏర్పాట్లను సంబంధిత అధికారులు ముందుగానే పరిశీలించి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. సిఎస్‌లు ఉదయం 8.30 గంటల్లోగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 10 నిమిషాల ముందు ప్రశ్నపత్రాలను ఇన్విజిలేటర్లకు అందజేయాలని చెప్పారు. పరీక్షలు ప్రారంభం నుంచి ముగిసే వరకు అత్యంత పారదర్శకంగా, పగడ్బందీగా నిర్వహించాలన్నారు.

పరీక్ష నిర్వహణపై సూచనలిస్తున్న జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

అభ్యర్థులకు పలు సూచనలు

అభ్యర్థులు తమతో పాటు ఎటువంటి బ్యాగులు, పర్సులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బుక్‌లెట్లను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకు రావద్దని జాయింట్ కలెక్టర్ చెప్పారు. పరీక్షా సమయానికి గంట ముందు కేంద్రంలోకి అనుమతిస్తారని, పరీక్ష సమయానికి 15నిమిషాల తర్వాత అనుమతించబోరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, ఎపిపిఎస్‌సి డిప్యూటీ సెక్రెటరీ కెవి.ప్రసాద్, అసిస్టెంట్ సెక్రెటరీ ఎన్‌వి.సుబ్బయ్య, సెక్షన్ ఆఫీసర్ సుధాకర్‌బాబు, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు డి.రవి, సిబ్బంది ఎ.సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శుక్రవారం పరిశీలించారు. వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేసే నిమిత్తం మార్చి 1న దేశ ప్రధాని విశాఖపట్టణం వస్తున్న నేపథ్యంలో ఏయూ వేదికగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్, జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ, ఏడీసీ కెఎస్.విశ్వనాథన్, హెచ్‌పిసిఎల్ ఉన్నతాధికారులతో కలిసి ఆంధ్రా యూనివర్సిటీ మైదానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రధానమంత్రి వస్తున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బలమైన బారికేడ్లు వేయాలని, విద్యుత్ సంబంధిత సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, తాగునీటి వసతి, పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆయా విభాగాల అధికారులకు సూచించారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఉన్న హెలిప్యాడ్‌ను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ విభాగాల అధికారులు, హెచ్‌పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజీవ్ గోయల్, అభిషేక్ త్రివేది, సురేంద్ర గుప్త, సిజిఎం (హెచ్‌ఆర్.) కిరణ్ కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తూర్పు తీరానికి ఆర్థిక శక్తిగా విశాఖ

యుఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భారతదేశ తూర్పు తీరానికి విశాఖపట్నం ఆర్థికశక్తిగా మారుతుందని, ఇక్కడి సహజ సిద్ధఓడ రేవులు విశాఖను ప్రపంచంతో అనుసంధానం చేస్తున్నాయని యుఎస్ కాన్సులేట్ జనరల్, హైదరాబాద్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ అన్నరు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) విశాఖపట్నం జోన్ వార్షిక సమావేశంలో భాగంగా శుక్రవారం బీచ్ రోడ్ లోని గేట్ వే హోటల్ లో "ది గ్రోత్ హబ్ ఆఫ్ ఇండియా" అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ, విశాఖపట్నం అద్భుతమైన భౌగోళిక సారూప్యతలను కలిగి ఉందన్నారు. విశాఖపట్నం వంటి నగరాలు భారతదేశంలోని పట్టణ కేంద్రాలకు కొలమానంగా ఉన్నాయన్నారు. విశాఖపట్నంలో వేగవంతమైన పట్టణీకరణ, పెట్టుబడి, ఆర్థికవృద్ధి ద్వారా ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుదలను సూచిస్తుందని తెలిపారు. ఇక్కడి వాతావరణం, సంస్కృతి, నగరాల అభివృద్ధి అమెరికా - ఇండియా ల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడానికి కీలకమైనవని పేర్కొన్నారు.

యునైటెడ్ స్టేట్స్‌తో సంబంధాలు ఉన్న కుటుంబ సభ్యులు విశాఖలో ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంతంలోని గ్రాడ్యుయేట్లు యుఎస్‌లో చదువుకోవాలని, లేదా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి అమెరికన్ సంస్థలలో ఉత్సాహాన్ని చూస్తున్నామని చెప్పారు. ఇండియన్ నేవీ నిర్వహిస్తున్న మిలాన్ ఎక్సర్‌సైజ్‌లో విశాఖ వచ్చిన తాను పాల్గొనడం ఆనందగా ఉందన్నారు. ఈ సమావేశంలో సిఐఐ విశాఖపట్నం చైర్మన్ డాక్టర్ పిపి లాలకృష్ణ, సిఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎం.లక్ష్మీప్రసాద్, సిఐఐ ఆంధ్రప్రదేశ్ మాజీ చైర్మన్ జిఎస్ శివకుమార్, విశాఖపట్నం వైస్ చైర్మన్ గ్రంధి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండల కేంద్రం కె.కోటపాడులో విశాఖ బెహరా ఆసుపత్రి ఆధ్వర్యాన శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ రవిరాజు ప్రారంభించారు. కె.కోటపాడు చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 250 మంది రోగులు శిబిరానికి రాగా, అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. పక్షవాతం, ఫిట్స్, కీళ్ల నొప్పులు, కండరాలకు సంబంధించిన వ్యాధులతో పాటు అన్ని రకాల వైద్య చికిత్సలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో వైద్యులు ప్రావీణ్య, కిరణ్ కుమార్, లోకనాథ్ త్రిపాటి, రాజు, శిబిరం ఇన్చార్జ్ నడుపూరు దేవుడు, ఆసుపత్రి సిబ్బంది నాయుడు, మధు, సుధాకర్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని ఎన్జీ పాలెం గ్రామంలో శుక్ర వారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు మనీష్, గోపి, సుష్మా తదితరులు 349 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ నమ్మి మీనా గణేష్, వైసిపి మండల అధ్యక్షుడు మలసాల కిషోర్, సర్పంచ్ కలిగట్ల నూకరత్నం నాయుడు, వైద్య సిబ్బంది అర్‌వి సత్యనారాయణ పాల్గొన్నారు.

నాటిన మొక్కలు పరిశీలన

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలోని బంగారుమెట్ట నుండి వెదుళ్లగెడ్డ వరకు రోడుకు ఇరు వైపులా నాటిన మొక్కలను అనకాపల్లి సోషల్ ఫారెస్ట్ డిఎఫ్‌వో జి.లక్ష్మణ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది 50 కిలోమీటర్లు మేర రోడ్డుకి ఇరువైపులా 50వేల మొక్కలు, బ్లాక్ ప్లాంటేషన్ కింద ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ యార్డుల్లో 40 వేల మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చోడవరం ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ బి.గౌరీసు, సెక్షన్ ఆఫీసర్ జన్ని రమణ రావు, రావికమతం సెక్షన్ ఆఫీసర్ ఓఎస్ఎన్ మూర్తి, వన సేవకుడు జి.ముత్యాలు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంపై జగన్ ప్రభుత్వం చిన్నచూపు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ రంగంపై చిన్న చూపు చూస్తుందని జెడ్పిటిసి మాజీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు ఆరోపించారు. అచ్యుతాపురంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సాగునీటి కాలువలను గాలికి వదిలేశారని, గణపర్తిలో శారదా నది గట్టు పునర్నిర్మాణం చేపట్టినా బలహీనమై కోతకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. గత ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్, పైపులు ఇచ్చే వారిని నేడు అవేవీ ఇవ్వడం లేదన్నారు. భూ సమగ్ర సర్వేలో భాగంగా భూ సరిహద్దులలో వేసిన రాళ్లు వెంటనే కూలిపోయాయన్నారు.

26న జాబ్ మేళా

ప్రజాశక్తి- సబ్బవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 26న సోమవారం జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో హెటేరో డ్రగ్స్ సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ బి.శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020, 2021, 2022, 2023 సంవత్సరాల్లో బిఎస్‌సి (కెమిస్ట్రీ), ఎంఎస్‌సి (కెమిస్ట్రీ)ల్లో ఉత్తీర్ణులైన పురుషులు దీనికి అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు బయో డేటా, అర్హత ధ్రువపత్రాలతో సోమవారం ఉదయం 10గంటలకు హాజరుకావాలని, వివరాలకు 6309008982, 9848312919, 7386335717 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలి

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం నియోజకవర్గానికి వైసిపి ప్రభుత్వం ఏమి అభివృద్ధి చేసింది చెప్పాలని జనసేన జిల్లా కార్యదర్శి అల్లం రామఅప్పారావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, వీటిని సరి చేయకుండా ప్రశ్నించిన వారిపై స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కార్యకర్తలు మాటల దాడికి పాల్పడడం సరికాదన్నారు. చోడవరం చక్కెర కర్మాగార రైతులకు నేటికీ పేమెంట్లు జరగలేదన్నారు. జనసేన నాయకులు జి ముల్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు జరుగు పోటీ పరీక్షలకు శ్రీగౌరీ గ్రంథాలయంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడానికి శ్రీధర్ సీసీఇ (కాలేజ్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్), శ్రీగౌరీ గ్రంథాలయం మధ్య శుక్రవారం ఎంఇఒ జరిగింది. ఈ సందర్భంగా గౌరీ గ్రంధాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ త్వరలో శిక్షణకు గ్రంథాలయంలో ప్రత్యేకంగా 'ఇంక్యుబేటర్ నాలెడ్జ్ సెంటర్'ను ప్రారంభిస్తామన్నారు. 'డిజిటల్ ఇంట్రాక్టివ్ బోర్డు' ద్వారా ప్రముఖ శిక్షకులతో పోటీ పరీక్షలకు శిక్షణ జరుగుతుందని చెప్పారు. 99 రకాల పోటీ పరీక్షలకు నిరంతరం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో శిక్షణ, మాక్ టెస్ట్‌లు జరుగుతాయని వెల్లడించారు. శ్రీధర్ సీసీఇ డైరక్టర్ ఎ.అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల శిక్షణ పొందలేకపోతున్న గ్రామీణ, పేద విద్యార్థులకు ఈ ఉచిత శిక్షణ చుక్కానిలా నిలుస్తుందన్నారు. అనంతరం ఆర్‌ఆర్‌బీ, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ తదితర పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా శ్రీగౌరీ గ్రంథాలయానికి శ్రీధర్ సీసీఇ డైరక్టర్ ఎ.అన్వేష్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో శిక్షకులు కె.సూర్యనారయణ, గ్రంధాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, ఉపాధ్యక్షులు కర్రి గంగాధర్, కె.జగ్గారావు, సభ్యులు బొడ్డేడ జగ్గఅప్పారావు, కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్ఎఫ్ఐ) పాల్గొన్నారు.

పోటీ పరీక్షల మెటీరియల్ అందిస్తున్న శ్రీధర్ సిసిఇ డైరక్టర్ అన్వేష్‌రెడ్డి

పూడిమడక జాతరకు తీరం ముస్తాబు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మాఘ పౌర్ణమి సందర్భంగా పూడిమడకలో శనివారం జరుగు జాతరకు తీరం ముస్తాబైంది. సముద్రంలో స్నానాలు చేయడానికి వచ్చే వేలాదిమందికి అనుకూలంగా సముద్రతీరాన్ని పరిశుభ్రంగా చేశారు. తీరంలో ఉన్న తెప్పలను దూర ప్రాంతాలకు తరలించారు. తీరంలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు, మహిళలు దుస్తులు మార్చుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. 25 మంది గజ ఈతకాలను సిద్ధంగా ఉంచారు. 140 మంది పోలీసులు అచ్చుతాపురం, పూడిమడక తదితర ప్రాంతాల్లో విధుల్లో ఉంటారు. జాతరలో బంగారు ఆభరణాలు జాగ్రత్తగా కాపాడుకోవాలని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే పోలీసులకు తెలియజేయాలని సిఐ బుచ్చిరాజు కోరారు. జిల్లా నలుమూలల నుండి భక్తులు రావడానికి వీలుగా 40 బస్సులను వేశామని, ప్రయాణికుల సంఖ్యను బట్టి బస్సులు పెంచుతామని ఆర్టీసి అనకాపల్లి డిపో మేనేజర్ సుజాత తెలిపారు. వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు సిహెచ్ఓ వేణుగోపాల్ తెలిపారు. గ్రామపంచాయతీ తరుపున ప్రజలకు సేవలు అందిస్తామని సర్పంచ్ చాపల సుహాసిని రమణ చెప్పారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో 2 సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ ప్రతినిధులు తెలిపారు.

పరవాడ : మాఘ పౌర్ణమి సందర్భంగా శనివారం మండలంలోని ముత్యాలమ్మ పాలెం తీరంలో భక్తులు సముద్ర స్నానాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పరవాడ డిఎస్‌పి ముత్యాలమ్మపాలెం గ్రామాన్ని, బీచ్‌ని సందర్శించి పోలీసు అధికారులకు, గ్రామస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి తగు సూచనలు చేశారు.

ప్రైవేటు విద్యా సంస్థల్లో 25శాతం సీట్లకు రిజిస్ట్రేషన్ ప్రారంభం

ప్రజాశక్తి- కె.కోటపాడు : నూతన విద్యా హక్కు చట్టం ప్రకారం అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్ల కేటాయింపుపై ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకోవాలని ఎంఈఓ-1 కె.సత్యనారాయణ తెలిపారు. స్థానిక ఎంఇఒ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరిగిందని, అర్హత గల విద్యార్థుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థుల జాబితాలను సంబంధిత పాఠశాలలోనూ, గ్రామ సచివాలయాల్లోనూ ప్రదర్శిస్తారని చెప్పారు. విద్యార్థులకు చెల్లించవలసిన పాఠశాల ఫీజు అమ్మఒడి నుండి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. మార్చి నెలాఖరులోగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని కోరారు.

టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధిగా స్రవంతి

ప్రజాశక్తి- మునగపాక : మునగపాక గ్రామానికి చెందిన బీల స్రవంతి టిడిపి ఎస్సీ సెల్ అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఆమెను ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు స్థానిక టిడిపి కార్యాలయంలో పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి దాడి ముసలి నాయుడు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, డొక్కా నాగభూషణం, బేలా లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఘనంగా కాశీపురం జెడ్‌పి హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు డాన్సులతో అందరిని ఆనందపరిచారు. అనంతరం హెచ్ఎం పిబిటి.సుందరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంఇఒ ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని ఉద్బోధించారు. ఝాన్సీ రాణి ఏకపాత్రాభినయం ప్రదర్శించిన వంటకు త్రివేణిని, కోలాటం ప్రదర్శించిన జ్యోత్స్నశ్రీ గ్రూపును, భరతనాట్యం ప్రదర్శించిన భాను శరణ్యను, సామూహిక నృత్యాలు ప్రదర్శించిన హరిప్రియ, వంశీ బందాన్ని అభినందించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ దాసరి సూర్యనారాయణ, బండారు దేవున్నాయుడు, ఆదిరెడ్డి సింహాచలనాయుడు, ఆదిరెడ్డి కన్నబాబు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

ప్రజాశక్తి- అనకాపల్లి : హత్య కేసులో ఒక ముద్దాయికి జీవిత ఖైదు తోపాటు రూ.2000 జరిమానా విధిస్తూ విశాఖ 12వ డీజే కోర్టు తీర్పునిచ్చింది. ఎస్పి మురళీకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం... అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొవ్వూరు గ్రామానికి చెందిన ముద్దాయి అప్పారావు భార్య నూకాలమ్మకు అదే గ్రామానికి చెందిన మంత్రి సత్తిబాబుతో వివాహేత సంబంధం ఉండడంతో పలుమార్లు సత్తిబాబును అప్పారావు చంపేస్తానని బెదిరించేవాడు. ఈ క్రమంలో 2017 మే 21న అర్ధరాత్రి సమయంలో నూకాలమ్మ, సత్తిబాబును ఒకే దగ్గర గుర్తించిన అప్పారావు ఇటుక బెడ్డతో సత్తిబాబుపై తీవ్రంగా దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై మతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి కేసు రుజువడంతో ముద్దాయికి జీవిత ఖైదుతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధించినట్టు తెలిపారు.

జీతాల కోసం ప్రతి నెలా పడిగాపులు

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రతి నెలా జీతాల కోసం ప్రభుత్వ ఉద్యోగస్తులకు పడిగాపులు కాయాల్సి వస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఇంటీరియం రిలీఫ్ 30 శాతం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్, జిఐఎస్, ఎపిజిఎల్ఐ, డిఎ, కరువు భత్యం రిలీజ్ చేయాలని, పెన్షన్‌లో క్వాంటంలో ఉన్న వ్యత్యాసాన్ని వెంటనే తొలగించి పూర్తిస్థాయిలో పెన్షన్ దారులకు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పెన్షన్‌దారులు అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశీ, జిల్లా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడారు.

పూర్వ విద్యార్థుల సంఘానికి విరాళం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఏఎంఏఎల్ కాలేజ్ పూర్వ విద్యార్థుల సంఘానికి అనకాపల్లి జార్జి క్లబ్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు రూ.10వేలు విరాళం అందజేశారు. సంఘం అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు అధ్యక్షతన జరిగిన శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఈ మొత్తాన్ని అందించారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంఘం సేకరించిన మొత్తం నుంచి రూ.64 వేలు చెక్కును విద్యార్థుల భోజనాలు, బల్లల కోసం ప్రిన్సిపల్ డాక్టర్ గల్లా జయబాబుకి అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పెనుమత్స కృష్ణంరాజు, యెల్లేటి జగదీశ్వరరావు, ఏఎంఏఏ ఉన్నత పాఠశాల హెచ్ఎం కోరుబిల్లి లావణ్య, డాక్టర్ కేఏఎస్ నాయుడు, పెంటకోట అనురాధ పాల్గొన్నారు.

'మై ఫస్ట్ ఓటు ఫర్ సిబిఎన్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : 'మై ఫస్ట్ ఓటు ఫర సిబిఎన్' పోస్టర్లను అనకాపల్లి పట్టణం టిడిపి కార్యాలయంలో శుక్రవారం మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని టీడీపీ శ్రేణులు యువతకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు సందిన సునీల్ కుమార్, మరపురెడ్డి సత్యనారాయణ, చందక నర్సింగరావు, తలారి కాశీ నాయుడు, కరణం పవన్ కుమార్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు గోదాము ప్రారంభం

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక మార్కెట్ యార్డులో రూ.20 లక్షలతో నిర్మించిన యార్డ్ గోదామును చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలమైన చోడవరం మార్కెట్ యార్డులో అందుబాటులో వ్యవసాయ ఉత్పత్తుల లావాదేవీలు జరిగేలా భవిష్యత్తులో కమర్షియల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, డీసీఎంఎస్ చైర్మన్ నర్సింగరావు, మార్కెట్ కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

వికలాంగుల గర్జన పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- దేవరాపల్లి : హలో వికలాంగ్ - చలో అమరావతి పేరున మార్చి 9 జరగబోయే వికలాంగుల గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గర్రెడ్డి రాము ఆధ్వర్యాన శుక్రవారం దేవరాపల్లిలో విడుదల చేశారు.

తీరం జోలికొస్తే ఖబడ్దార్

మంగమారి పేట తీర ప్రాంతంలో ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : తమ ఉపాధికి కేంద్రంగా ఉన్న సముద్రం, తీర ప్రాంతాన్ని ఏ ఒక్కరైనా కబళించాలని ప్రయత్నిస్తే ఖబడ్దార్ అంటూ జివిఎంసి నాలుగో వార్డు మంగమారిపేట మత్స్యకారులు తీవ్రంగా హెచ్చరించారు. సిఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి తీర ప్రాంతంలో రాతి కట్టడాలకు కొంతమంది బడాబాబులు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం సాయంత్రం నిరసన చేపట్టారు.

తాత ముత్తాతల నుంచి మంగమారిపేట తీరంలో బోట్లు, వేట సామగ్రి నిలుపుకుని, ఇక్కడి నుంచే పలు గ్రామాల మత్స్యకారులు చేపల వేట సాగిస్తూ జీవనోపాధి పొందుతున్నారని మత్స్యకార నాయకులు సిహెచ్ అమ్మోరు, వాసుపల్లి నూకరాజు, దూడ అచ్చారావు, వాసుపల్లి నల్లబాబు, వాసుపల్లి గరగయ్య తదితరులు వివరించారు. ఏటా జూన్ నుంచి ఆగస్టు వరకు ఇక్కడ సముద్రం ముందుకు వస్తుందని, దీంతో ఒడ్డున ఉన్న బోట్లు, పడవలు, వేట సామగ్రికి రక్షణ కష్టమవుతుందన్నారు.భీమిలి మండలానికే ఫిష్ మార్కెటింగ్ కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతం బడాబాబుల హస్తగతమైతే మత్స్యకారుల బతుకులేం కావాలని ఆవేదన వ్యక్తంచేశారు.శాశ్వత కట్టడాలకు ఇప్పటికే సేకరించిన బండరాళ్లు, గ్రావెల్‌ను వెనక్కు తీసుకుపోకుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

విదేశీ విద్యపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -పిఎం.పాలెం: స్థానిక సాంకేతిక విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాల, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'స్టూడెంట్ డెవలప్మెంట్ ఆన్ స్టార్టప్ అండ్ అబ్రాడ్ ఎడ్యుకేషన్'పై శుక్రవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా యాకో ఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎస్ సుందర్, ఎలండ్ఎం గ్లోబల్ కెరీర్స్ వ్యవస్థాపకుడు కె అనుదీప్ పాల్గొని, విదేశీ విద్య, ఉద్యోగావకాశాలపై అవగాహన కల్పించారు.కళాశాల ఇడి ఎస్.రాహుల్ అల్వార్‌దాస్, ఇఒ మధుభట్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ జె ఆనంద్ చందూలాల్, ఎఒ ఎ.నాగేశ్వరరావు, ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎన్‌సి అనిల్ డాక్టర్ హరిబాబు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి' పని కల్పన

ప్రజాశక్తి - పద్మనాభం: మండలంలోని పాండ్రంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనికల్పించాలని ఎంపిడిఒ బి శైలజ., ఎపిఒ వరలక్ష్మికి ఒకటో వార్డు సభ్యుడు అప్పలరమణ స్పందనలో ఇచ్చిన ఫిర్యాదుకు అధికారులు స్పందించారు. శుక్రవారం నుంచి స్థానిక కురుపలి చెరువులో కూలీలకు పనికల్పించారు.

రేపు కృష్ణాపురంలో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పద్మనాభం: ప్రపంచ స్నేహిత దినోత్సవం సందర్భంగా ఈనెల 25న ఆదివారం కృష్ణాపురం గ్రామంలో జిల్లాలోని తలసేమియా బాధిత చిన్నారులకు రక్తసేకరణలో భాగంగా ఇండియన్ బ్లడ్ బ్రదర్స్, అసోసియేషన్ ఆఫ్ పీపుల్ పవర్ సంస్థల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.ప్రైవేట్ విద్యాసంస్థల్లో సంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం ప్రవేశార్హతపై ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించనున్నారు. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఎంపిపి రాంబాబు ఎస్ఐ సురేష్, ఆయా సంస్థల ప్రతినిధులు ఆవిష్కరించారు.

తుంగ్లాం రైల్వే ఫ్లైఓవర్‌కు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి -గాజువాక : వడ్లపూడి, తుంగ్లాం రైల్వేగేటు వద్ద సేతు బంధన్ స్కీం నిధులు రూ.16 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి శుక్రవారం పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్ మాట్లాడుతూ, తుంగ్లాం రైల్వేగేటు వద్ద ఆటోనగర్ ,తుంగలాం, చుక్కవానిపాలెం, కాపు తుంగలాం, గొల్ల జగ్గరాజుపేట తదితర ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి రైల్వేశాఖ నిర్మించిన వంతెనకు కొనసాగింపుగా మిగతా భాగాన్ని ఆర్అండ్‌బి నిధులు రూ.16కోట్లతో పూర్తిచేస్తామన్నారు. అవసరమైతే ఎపిఐఐసి నిధుల వినియోగిస్తామన్నారు అనకాపల్లి, ఆనంద పురం మార్గంలో ఫ్లైఓవర్ నిర్మాణాలు పూర్తయిన తర్వాత గాజువాకలో ఫ్లైఓవర్ నిర్మాణం చేపడతామని, అలాగే విశాఖ నగరంలో 11ఫ్లైఓవర్ల నిర్మాణానికి డిపిఆర్ సిద్ధమైందన్నారు. నగర మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఉరుకూటి చందు, 69వ వార్డు టిడిపి కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పాల్గొన్నారు.

శిలాఫలకంలో పేరుపై రగడ

తుంగ్లాం రైల్వేఫ్లైఓవర్ నిర్మాణానికి వేసిన శిలాఫలకంలో స్థానిక కార్పొరేటర్‌నైన తన పేరు లేదని69వ వార్డు టిడిపి కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి గొడవ చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకే శంకుస్థాపన స్థలికి చేరుకుని,మంత్రి, ఎమ్మెల్యే, మేయర్ రాకకోసం ఎదురు చూస్తున్న ఎపిఐఐసి, ఐలా పాలకవర్గాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఐలా చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నచ్చజెప్పే ప్రయత్నం చేస్తుండగా, అతనిని ఏకవచనంతో సంబోధించడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈసందర్భంగా అసభ్యపదజాలంతో దూషణలు, చాలెంజ్‌లు చోటుచేసు కున్నాయి. దీనిపై ఇరువురు గాజువాక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానిక సిఐ చొరవ చూపి, ఇరువురితో చర్చించి సమస్యను రాజీమార్గంలో పరిష్కరించారు.

'సిద్ధార్థ రాయ్' చిత్ర యూనిట్‌కు అభినందన

హీరో హీరోయిన్లను అభినందిస్తున్న బెహరా

ప్రజాశక్తి -గోపాలపట్నం : అంబేద్కర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు, వైసిపి మహిళ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పెద్ద కుమారుడు దీపక్ సరోజ్ హీరోగా, తన్వి నేగి హీరోయిన్‌గా నటించిన సిద్ధార్థ రాయ్ చిత్రయూనిట్‌ను జివిఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఘనంగా సన్మానించి, అభినందించారు. 'సిద్ధార్థరాయ్' చిత్రయూనిట్ గోపాలపట్నం మౌర్య థియేటర్‌కు వచ్చిన సందర్భంగా హీరో హీరోయిన్లను అభినందించి, సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి నేతలు గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

డాక్టర్ పట్టాలను అందిస్తున్న విసి రవిరాజు

ప్రజాశక్తి -తగరపువలస : వైద్యరంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా అప్‌డేట్ కావాలని హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా టివి రవిరాజు సూచించారు. శుక్రవారం స్థానిక సంగివలస, ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేలో వైద్యవిద్య పూర్తి చేసిన 2018-24బ్యాచ్ విద్యార్థులకు డాక్టర్ పట్టాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిగిలిన వృత్తులతో పోలిస్తే వైద్యవృత్తి భిన్నమైనదని, అనుభవజ్ఞుల సలహాలు తీసుకుంటూ, కొత్త ఆలోచనలను అన్వేషిస్తూ నిరంతరం అధ్యయనం చేస్తూ ముందుకు సాగాలన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు

ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ డాక్టర్ పివి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో పూర్వ డిఐజి ఎన్ఆర్‌కె రెడ్డి , ఆంధ్రా మెడికల్ కాలేజీ పూర్వ ప్రిన్సిపల్ డాక్టర్ టి రాధా రవిరాజు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.కృష్ణమూర్తిశాస్త్రి, ఎఒ పి శివప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు

భవితా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -గోపాలపట్నం : 91వ వార్డు లక్ష్మీనగర్ ఇ బ్లాక్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో భవితా కేంద్రాన్ని జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, డిఇఒ ఎల్.చంద్రకళ, ఎస్ఎస్ఎ ఎపిసి బి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బెహరా భాస్కరరావు మాట్లాడుతూ మండలంలోని ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ, చెవిటి,మూగ విద్యార్థులకు మాట్లాడడంతో తర్ఫీదు ఈ కేంద్రంలో ఇస్తారన్నారు. అనంతరం పాఠశాలలో ఎఫ్ఎ 4 పరీక్షలను డిఇఒ పరిశీలించారు. ఎఎస్ఒ గీత, డిపిఒ డి అప్పలనాయుడు, ఎంఇఒలు ఎ.సోమేశ్వరరావు, డి దివాకర్, చైర్మన్ ఎస్.లావణ్య, హెచ్ఎం కె.వరలక్ష్మి, వైసిపి నేతలు గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, బండి దుర్గేష్, తెలుకుల రమేష్, అనంత్, రమణ, శంకర్, కృపమణి, అనురాధ, శ్రీలక్ష్మి, సుహాసిని, సత్య భార్గవి, లలిత పాల్గొన్నారు.

విశాఖ వేదికగా రెండు ఐపిఎల్ మ్యాచ్‌లపై హర్షం

ప్రజాశక్తి- పిఎం పాలెం : వచ్చేనెల మూడో వారం నుంచి ప్రారంభం కానున్న ఐపిఎల్‌లో రెండు మ్యాచ్‌లను విశాఖకు కేటాయించారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత వైఎస్ఆర్ ఎసిఎ, విడిసిఎ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో వచ్చేనెల 31న ఢిల్లీ క్యాపిటల్స్ - చెన్నై సూపర్ కింగ్స్, ఏప్రిల్ 3న ఢిల్లీ క్యాపిటల్స్ - కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇటీవల విశాఖలో ఆస్ట్రేలియాలో టి20, ఇంగ్లండ్‌తో టెస్ట్‌మ్యాచ్‌ను దిగ్విజయంగా నిర్వహించడంతో బిసిసిఐ ఐపిఎల్ మ్యాచ్‌లను కేటాయించింది. బిసిసిఐ, ఐపిఎల్ యంత్రాంగానికి, ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ యజమాని కిరణ్‌కుమార్, కో ఓనర్ పార్థ్ జిందాల్‌కు ఎసిఎ అధ్యక్ష, కార్యదర్శులు పి.శరత్ చంద్రారెడ్డి, ఎస్ఆర్. గోపినాథ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు..

వాలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి- పద్మనాభం : సేవా పురస్కారాలు అందుకున్న వాలంటీర్లను శుక్రవారం కొవ్వాడలో స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభినందించి, సత్కరించారు. వాలంటీర్లకు వందనం పేరుతో 324 మంది సేవా మిత్రులన, ఐదుగురు సేవారత్న, ఇద్దరు సేవా వజ్రాలను అభినందించారు. ఎంపిపి రాంబాబు, ఎంపిడిఒ బి శైలజ, వైసిపి మండల అధ్యక్షులు లక్ష్మణరావు, ఆదిబాబు ఈశ్వరరావు, బంగారప్పడు, మామిడి శివ, చందక శ్రీను, సూరప్పడు,ఎం.భాస్కరరావు, నాయుడు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మిమ్స్ ఉద్యోగుల ధర్నా

కార్మికశాఖ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్నమిమ్స్ ఉద్యోగులు

ప్రజాశక్తి- సీతమ్మధార : మిమ్స్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం అక్కయ్య పాలెంలోని కార్మికశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, వేతనం, ఏడు డిఎ బకాయిల చెల్లింపు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కార్మికులు 23రోజులుగా ఆందోళన చేస్తుంటే విశాఖపట్నం జెసిఎల్ వద్ద జరిగిన చర్చల్లో సిఐటియును కాకుండా, తమకు అనుకూలంగా ఉన్న కార్మికసంఘాలతో చర్చలు జరిపి, కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. యాజమాన్యానికి కార్మికశాఖ అధికారులు కొమ్ముకాస్తూ, కార్మికులను ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ అధ్యక్షులు టివి రమణ, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కె.సురేష్, ఉద్యోగులు మిరప నారాయణ, కర్రోతు కామునాయుడు, మహంతి నాగభూషణం, మధు,మూర్తి, రాంబాబు, గౌరీ, వరలక్ష్మి, రామకృష్ణ, బంగారునాయుడు, నాగేశ్వరరావు, రమణ పాల్గొన్నారు.

టిడిపితోనే ముస్లిముల సంక్షేమం : ఎమ్మెల్యే వెలగపూడి

జిఒ ప్రతులను చూపిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ప్రజాశక్తి - ఆరిలోవ : ముస్లిముల సంక్షేమానికి మొదటి నుంచి టిడిపియే కృషి చేసిందని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు.శుక్రవారం 13వ వార్డు ఆరిలోవ కాలనీ చివరి బస్టాపు దరి మసీదును సందర్శించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ, టిడిపి హయాంలో 2018లో విశాఖ జిల్లాలోని 13 మసీదుల అభివృద్ధికి రూ.25 లక్షలు చొప్పున అప్పటి సిఎం చంద్రాబు కేటాయించారన్నారు. ప్రభుత్వం మారడంతో నాలుగున్నరేళ్ల కాలయాపన చేసి, ఇపుడు తామే ఆ నిధులిస్తున్నట్లు ప్రజలను మభ్యపెట్టి లబ్ధిపొందాలని ఎంపి ఎంవివి సత్యనారాయణ చూస్తున్నారని ఆరోపించారు. అప్పట్లో మంజూరు పత్రాలను విలేకర్లకు చూపించి, ముస్లిములు నిజాలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షుడు పొత్రకండ ధర్మారావు, తురకపూడి బాలస్వామి, మజ్జి రమణి, యల్లమిల్లి సురేష్ పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీకాంత్‌కు బంగారు పతకం



డాక్టర్ శ్రీకాంత్

ప్రజాశక్తి - వేపగుంట : నాయుడుతోటలోని స్థానిక శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీకాంత్ శఠగోపం ఆప్తమాలజీ పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సులో టాపర్ నిలవడం ద్వారా నాసిక్‌లోని మహారాష్ట్ర యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ బంగారు పతకాన్ని బహూకరించింది. వర్సిటీ 23వ స్నాతకోత్సవంలో విసి లెఫ్టినెంట్ జనరల్ మాధురీ కనిట్కర్ నుంచి డాక్టర్ శ్రీకాంత్ 'డాక్టర్ ఆర్ఎ బాలచంద్ర' బంగారు పతకాన్ని అందుకున్నారు. డాక్టర్ శ్రీకాంత్‌ను శంకర్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ కె రాధాకృష్ణన్, ఇతర వైద్యులు అభినందించారు.

ప్రజా సహకారంతోనే మెరుగైన అభివృద్ధి

శంకుస్థాపన చేస్తున్న మేయర్ హరి వెంకటకుమారి

ప్రజాశక్తి -గాజువాక : ప్రజల సహకారం ఉన్నప్పుడే ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధ్యమనినగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. శుక్రవారం జివిఎంసి గాజువాక జోన్ 65వ వార్డు, బిసి రోడ్డు, భానోజీతోట వద్ద రూ.34.68 లక్షలతో చేపట్టనున్న కల్వర్టులు, కాలువల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడుతో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వార్డులోని రాజీవ్ ఇండోర్ స్టేడియం ఆధునీకరణ పనులకు రూ.ఆరు కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉరుకూటి రామచంద్రరావు, డిఇఇ అప్పారావు, మద్దాల అప్పారావు, సింగంపల్లి దేముడు, మంగునాయుడు, మంత్రి మంజుల, పెంద్ర రాజు, పెంటయ్యరెడ్డి, అప్పలరాజు, అర్జున్, జన సతీశ్, విఘ్నేష్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఘనంగా పండుగలు

ప్రజాశక్తి-మాకవరపాలెం: మండలంలోని బూరుగుపాలెంలో పరదేశమ్మ పండగ శుక్రవారం ఘనంగా జరిగింది. భక్తులు ప్రత్యేకంగా పూజలు చేశారు. అయ్యన్న యువసేన అధ్యక్షులు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్‌బాబు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయ వెంట మాకవరపాలెం మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలోని కేడీపేట అల్లూరి పార్కు సమీపంలో అడవి రాజులబాబు పండగ ఆలయ ధర్మకర్త రామారావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గొలుగొండ, కొయ్యూరు, నాతవరం, చింతపల్లి తదితర మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.ఆలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

నేడు వారపు సంత వేలం పాట

ప్రజాశక్తి-మాకవరపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 24న సంత వేలం పాట నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ జాన్ లింకన్ తెలిపారు. ప్రతి మంగళవారం మండల కేంద్రంలో జరిగే సంతలో ఆశీలు వసూలుకు ఈ వేలం నిర్వహిస్తున్నామన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నేడు గిరి ప్రదర్శన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఈ నెల 24న బలిఘట్టం బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం నుంచి గిరి ప్రదర్శన జరగనుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ, ఏటా వేలాదిగా భక్తులు వస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, నాయకులు, ఆలయ చైర్మన్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు తగవు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలతో రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుందని, వారి హక్కులు కాలరాసినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వం దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని చీడిగుమ్మల ఎస్సీ కాలనీకి చెందిన పలువురు మండల ప్రధాన కార్యదర్శి మంజేటి గిరిధర్ ఆధ్వర్యంలో శుక్రవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గండెం దొరబాబు, ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ కోన నారాయణరావు పాల్గొన్నారు.

ముగిసిన వృత్తి విద్యా నైపుణ్య ప్రాక్టికల్ పరీక్షలు

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వృత్తి విద్య ప్రాక్టికల్ పరీక్షలు శుక్రవారం తో ముగిసాయని ప్రధానోపాధ్యాయులు ఎన్.రామ ప్రతాప్ రావు తెలిపారు. కంప్యూటర్ విభాగంలో ప్రాక్టికల్ పరీక్షలు పాఠశాలలోనే నిర్వహించామని 92 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు పుప్పాల విష్ణు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అరాచకాలు : టిడిపి

ప్రజాశక్తి - మాడుగుల: మాడుగులలో నా మొదటి ఓటు అభివద్ధికే తెలుగుదేశం కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ పీవీ జి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ రాక్షస పాలనలో జరుగుతున్న అన్యాయాలను తెలియ పరచాలన్నారు. మాడుగుల నియోజక వర్గంలో నూతనంగా 19వేల ఓట్లు నమోదు అయ్యాయనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పల అప్పలరాజు, క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల అప్పలరాజు, మండల కార్యదర్శి ఉండూరు దేవుడు, మాడుగుల టౌన్ అధ్యక్షుడు రంజిత్, బీసీ సెల్ అధ్యక్షుడు కాశి బాబు,ఎస్సీ సెల్ అధ్యక్షులు మరువడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

టెన్త్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

-సంసిద్ధతా పరీక్షలను మూల్యాంకనం చేయాలి-ఉప విద్యాశాఖాధికారి అప్పారావు

ప్రజాశక్తి-నక్కపల్లి:పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు సూచించారు. మండలంలోని జానకయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేసారు. పదవ తరగతి సంసిద్దతా పరీక్షలకు విద్యార్థులను ఎలా సంసిద్ధం చేశారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. సంసిద్ధతా పరీక్షల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థుల స్థాయిని అంచనావేసి వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు బాధ్యత వహించి అదనపు తరగతులను నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు.అనంతరం 6 నుండి 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.నరేష్, హెచ్. ఎమ్ త్రినాథరావు, సి.ఆర్.పీ డిఅప్పారావు, దేవి పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రశ్నలు అడుగుతున్న ఉప విద్యాశాఖాధికారి

కెజెపురంలో చీరలు పంపిణీ

ప్రజాశక్తి-మాడుగుల:మండలంలోని కెజె పురంలో సంతోషిమాత తీర్థమహోత్సవం సందర్భంగా శుక్రవారం మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పైలాను ఆలయ కమిటీ ఘనంగా సాలువతో సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాళ్ళ అమ్మతల్లి నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీటీసీ భీశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జి కాళ్ళ రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు దాడి రామలక్ష్మనరావు, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

కలప స్వాధీనం

ప్రజాశక్తి -కొత్తకోట:అక్రమంగా తరలించేందుకు మూడు లారీల్లో సిద్ధం చేసిన ఆకేషియా కలపను ఫారెస్ట్ స్క్వాడ్ అధికారులు శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకొని దొండపూడి ఫారెస్ట్ చెక్ పోస్టుకు తరలించారు. తట్టబంద ఎల్.ఎన్. పురానికి సమీపంలో తూనిక కాటా ఉంది. ఈ కాటా నుంచి తొక్క తీసిన ఆకేషియా కలపను భారీగా లారీల్లో తరలిస్తున్నారని స్థానికుల ఇచ్చిన సమాచారంతో విశాఖ సర్కిల్ ఫ్లైయింగ్ స్క్వాడ్ డివిజినల్ ఫారెస్టు అధికారి ఎం. సోమ సుందరం, విశాఖ అటవీ రేంజ్ ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి గంగరాజు దాడులు జరిపారు. కేసు నమోదు చేసి అపరాధ రుసుము విధించినట్లు అటవీశాఖ ఫ్లై యింగ్ స్క్వాడ్ అధికారి గంగరాజు తెలిపారు.

పట్టుబడిన లారీ

25న ఎంఆర్‌పిఎస్ సమావేశం

ప్రజాశక్తి - మాడుగుల: అనకాపల్లి పట్టణం లోని రోటరీ క్లబ్‌లో ఈనెల 25న ఉదయం పది గంటలకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తామని మండల అధ్యక్షుడు జల్లి అప్పారావు తెలిపారు.స్థానిక అంబేద్కర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుసురి ఘాటీలు మాదిగ పాల్గొని మాట్లాడుతూ, ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ వస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పి మహిళా నాయకులు గొట్టివాడా కుమారి అప్పారావు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక విలేకర్లు కావలెను
ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు క్రింది తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను.
అర్హత : ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజంపై ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన
-: విలేకరులు కావలసిన ప్రాంతాలు :-
అగనంపూడి, కూర్మన్నపాలెం, పూర్ణామార్కెట్, వన్‌టౌన్, అల్లిపురం, సాగర్‌నగర్, డాబాగార్డెన్స్, మద్దిలపాలెం, సిరిపురం, ఎ.యు., క్రైం రిపోర్టర్, జిల్లా పరిషత్, రాంపురం, ఎన్ఎడి జంక్షన్, కంచరపాలెం, పెదగంట్యాడ, అనకాపల్లి రూరల్
ఇంటర్వ్యూ : తేది 26-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 94900 99125, 94915 70765
ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం : ప్లాట్ నెం.3 'జి' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46

మహారాజశ్రీ విజయనగరం 3వ అదనపు జిల్లా జడ్జి మరియు జడ్జి ఫ్యామిలీ కోర్టువారి కోర్టులో
OS 16/2016

శ్రీ బస్వా నాగేశ్వరరావు వగైరాలు....వాద్దు
యెదిరి
శ్రీ బొట్ట శ్రీను వగైరాలు ....ప్రతివాద్దు
టు
D9. శ్రీమతి. వొమ్మి అనిత, W/o అప్పలరాజు, డోర్ నెం. 8/176, గవర్నమెంటు హైస్కూలు దగ్గర, ఆరిలోవ, విశాఖపట్నం.

పై నెంబరు దావాలో గల వాదులు దావా షెడ్యూలు దాఖలా ఆస్తులకు క్రయ పురోణి షరతుల ప్రకారం రిజిస్టరీ క్రయ చీటి/క్రయ దస్తా వేజు చేయమని పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా విచారణకై పెండింగ్‌లో ఉండగా సదరు దావాలో 3వ ప్రతివాది అయిన శ్రీమతి బొట్ట రమణమ్మ చనిపోయిన పిమ్మట మిమ్ములను వారసులుగా చేర్చి యున్నందున సదరు దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల **తే 7-3-2024దిన పగలు 10-30ని॥**లకు మీరు స్వయముగా కాని, వకీలు ద్వారా గాని పై కోర్టువారి యెదుట హాజరయ్యి, మీ వాదనకు సంబంధించిన యావత్తు దస్తా వేజులతో, మీ స్టేట్‌మెంటు దాఖలు చేసుకొని వాదించుకోవలెను. లేని యెడల సదరు దావా మీ పరోక్షమందు విచారణ జరిపించి తీర్మానించెదరని యిందు మూలముగా మీకు తెలిజేయడమైనది.

కాగా యివి శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు ప్రటకటించడమైనది.

ఇట్లు
శ్రీ పోతుల రాంబాబు
వాద్దు త॥ న్యాయవాది,
విజయనగరం

జగనన్న సురక్ష వైద్యశిబిరాలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ హేమంత్ సందర్శించారు. అనంతరం వైద్యులకు పలు సూచనలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ

మాకవరపాలెం: మండలంలోని పాపయ్యపాలెంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 210 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, వైద్యాధికారి చరిష్మ, ఎంఈవో మూర్తి పాల్గొన్నారు.

పాడి రైతులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని చందనాడ లో శుక్రవారం విశాఖ డెయిరీ పాల సేకరణ కేంద్రంలో సుఖీభవ కార్డు పొందిన పాడి రైతులకు దుప్పట్లు పంపిణీ చేసారు. సంఘ అధ్యక్షులు తళ్ళ అప్పలస్వామి, సూపర్వైజర్ ఎన్.కిరణ్, వేతన కార్యదర్శి పుణ్యమంతుల బాబూజీ చేతుల మీదుగా పాడి రైతులకు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కిరణ్ మాట్లాడుతూ, డెయిరీ అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకో వాలన్నారు.

దుప్పట్లు అందజేస్తున్న సంఘం అధ్యక్షులు

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
I.A.426/2024 in M.O.P.517/2023

Between:
Gantla Suribabu & 2 others ...Petitioners
And:
Korada Janardhan & Another ...Respondents

NOTICE

To,
R-1: Korada Janardhan,
S/o. Sanyasi Rao, Hindu,
aged 27 years,
Owner of the Bajaj Pulsar
Motor Cycle bearing
Reg. No. AP 39 JL 3898,
R/at D.No.5-33/1,
Vivekananda Nagar,
Old Dairy Farm Post,
Visakhapatnam-530040.

Please take notice that the above-named petitioners has instituted the above I.A.426/2024 against you and the same stands posted to **14-03-2024** at **10:30 A.M.** for your appearance on that day you are personally or through Advocate attend before the Hon'ble Court at 10:30 A.M, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

UGGINA SURYANARAYANA
Advocate for Petitioners
Vepagunta, Visakhapatnam-47
Cell: 9948511329, 9494863549.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.P.14/2024

Between:
Alla Venkata Kanaka Mahalakshmi,
W/o. A.Venkata Appa Rao,
Hindu, aged 50 years,
R/at D.No. 10-33/1,
Yellapuvanipalem,
Gopalapatnam,
Visakhapatnam-530027 ...Petitioner
And:
Gandupalli Vara Lakshmi &
6 others ... Respondents

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioner filed the above I.P.No.14/2024 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court at Visakhapatnam to declare her as an insolvent and the matter stands posted to **11-03-2024** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **11-03-2024** either in person or through an Advocate at **10:30 A.M.**

(By Order of the Hon'ble Court)
D. NARENDRA BABU,
M. GOVINDA, Advocates
Ganesh Nagar,
Seethammapeta,
Visakhapatnam-530016

రైతులపై కాల్పుల పట్ల ఆగ్రహం

- అన్నదాతను కాల్చి చంపడం అమానుషం
- కేంద్ర హోం మంత్రి, హర్యానా ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి
- అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దేశ ప్రజలకు అన్నం పెడుతున్న రైతులపై హర్యానాలోని బిజెపి ప్రభుత్వం కాల్పులు జరిపించి రైతు శుభకరణ్ సింగ్‌ను పొట్టన పెట్టుకున్నందుకు హర్యానా ముఖ్యమంత్రి ఎంఎల్ కట్టర్, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణం రాజీనామా చేయాలని విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రైతులపై కాల్పులు, హత్యకు నిరసనగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు, ఎఐసిటియు జిల్లా కార్యదర్శి కె.శంకరరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కె.ఈశ్వరరావు మాట్లాడుతూ, దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతులు అప్పులు, అవమానాలు పాలై ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నేడు దేశంలో నెలకొనడానికి కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలే కారణమన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడు రైతు ప్రజా వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొస్తే వీటికి వ్యతిరేకంగా రైతులు పెద్ద ఎత్తున ఢిల్లీలో ఉద్యమించారని, ఆ సందర్భంగా జరిగిన ఒప్పందంలో రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేస్తామని మోడీ ప్రభుత్వం అంగీకరించి సంవత్సరాలు గడుస్తున్నా గిట్టుబాటు ధరల చట్టం చేయకపోవడంతో మళ్లీ రైతులు చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడం కోసం శత్రు దేశాలతో యుద్ధం చేస్తున్నట్లు బిజెపి ప్రభుత్వం రైతులపై తీవ్రంగా ... చేస్తోందన్నారు. ... ఖండించారు. ఇది రాజకీయ హత్య అన్నారు. దీనిపై 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసి సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రైతు వ్యవసాయ గిట్టుబాటు ధర చట్టాన్ని తక్షణమే చేయాలని, రైతు సంఘాల నాయకులతో చిత్తశుద్ధితో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులపై నిర్బంధం ఆపకపోతే మోడీ ప్రభుత్వానికి, బిజెపి పాలకులకు ప్రజలు తగిన శాస్తి చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.జగన్, పి.మణి, వి.కృష్ణారావు, ఎఐటియుసి జిల్లా నాయకులు ఎం. మన్మధరావు, బిసిహెచ్ మసేన్, ఎస్‌కె రెహమాన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యుఎస్ఎన్.రాజు, కె.సంతోష్ కుమార్, ఐద్వా జిల్లా నాయకులు కె.కుమారి, కె.సత్యనారాయణ, పి.గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ర్యాలీ మానవహారం

గ్రేటర్ విశాఖ బ్యూరో : రైతులపై కాల్పులకు నిరసనగా ఐద్వా కేంద్ర కమిటీ ఆధ్వర్యాన విశాఖ డాబాగార్డెన్స్‌లో శుక్రవారం సాయంత్రం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కాల్పులకు బాధ్యత వహిస్తూ మోడీ, అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు పికె. శ్రీమతి, మరియం ధావలే, కోశాధికారి పుణ్యవతి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి, ఆలిండియా నాయకులు సుజాత, కీర్తి సింగ్, సీమ, ప్రత్యక్ష, సునంకోడి, ఇషిత, షబ్నాని తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: ఢిల్లీలో రైతులపై పోలీసు కాల్పులకు పాల్పడిన బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సీపట్నం ఎన్ఏఆర్ స్టేడియంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పండించిన పంటలకు కనీస మద్దతు ధర కావాలని కోరడమే నేరమన్నట్లు హర్యానా ప్రభుత్వం రైతుల ఉద్యమంపై ఉక్కుపాదం మోపడం సరికాదన్నారు. ఈ ఘటనను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామిరెడ్డి లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, రైతు సంఘం నాయకులు జి.గురుబాబు, మేకా సత్య నారాయణ, ఎం.రాజు బాబు, ఎన్. శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

అనకాపల్లి : కేంద్ర, హర్యానా బిజెపి ప్రభుత్వాలు రైతాంగం

నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నేతలు

జరిపిన కాల్పులను ఖండిస్తూ శుక్రవారం అనకాపల్లి నాలుగు రోడ్ల కూడలి అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు, ఎఐటియుసి, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.శంకర్రావు, పి.ఎస్‌.వి.పరమేశ్వరరావు ఎ.రాజు, చలపతి, బి.నూకలప్పారావు (సిఐటియు), వైవిన్ భద్రం, రాజాన దొరబాబు, నాయుడు మల్లికార్జునరావు, ముప్పిడి రామచంద్రరావు, ముక్కాముల చిన్ని, కోన లక్ష్మణ (ఎఐటియుసి), కర్రి అప్పారావు, బుద్ద రంగారావు, రెడ్డిపల్లి అప్పలరాజు, కోరిబిల్లి శంకర్రావు, వేచలపు కాసుబాబు బాబు, నరాల శెట్టి సత్యనారాయణ, పి. ఈశ్వరరావు, మత్తర్తి సూరిబాబు, సూరిబాబు (రైతు సంఘాలు) పాల్గొన్నారు.

విఆర్.పురం : రైతులపై కాల్పులకు నిరసనగా అల్లూరి జిల్లా విఆర్.పురం మండలం రేఖపల్లి సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరంకుశంగా దేశానికి అన్నం పెట్టే రైతులపై ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, నాయకులు పంకు సత్తిబాబు, కుంజ నాగిరెడ్డి, వడ్డది రమేష్, గుండేపూడి లక్ష్మణరావు, సిహెచ్ సుబ్బారావు, నల్లారపు ప్రకాశరావు, సోడి మల్లయ్య పాల్గొన్నారు.

అనకాపల్లిలో నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నేతలు

నేరాలు ఘోరాలు

60 మద్యం బాటిళ్ల స్వాధీనం

ప్రజాశక్తి -మునగపాక : మండలంలోని మల్లవరం గ్రామంలో బెల్ట్ షాపుపై దాడి నిర్వహించి 60 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రసాదరావు తెలిపారు. బెల్ట్ షాపు నిర్వాహకుడ్ని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశారు.

స్థల వివాదంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు శివారు ప్రాంతమైన దారపాలెం, బిఆర్‌టిఎస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న స్థల వివాదంలో రెండు వర్గాల మధ్య ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసారు. వివరాల్లోకి వెళితే దారపాలెం, బిఆర్‌టిఎస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు 60 సెంట్ల స్థలం ఉంది. ఈ స్థలం మాదంటే మాది అని రెండు వర్గాల మధ్య వివాదం జరుగుతుంది. రెండు రోజు క్రితం ఒక వర్గం మందీ మార్బలంతో వచ్చి స్థలంలో ప్రధాన గేటు ఏర్పాటు చేసి నిర్మాణానికి పూనుకున్నారు. దీంతో ఆ స్థలంలో కొంత స్థలం నాదే అంటూ ఒక మహిళ ఆరిలోవ పోలీసులను ఆశ్రయించారు. దీనితో ఆరిలోవ సిఐ గంగుల గోవిందరావు తన సిబ్బందితో వెళ్ళి అక్కడ జరుగుతున్న పనులు ఆపించారు. రెండు వర్గాల మధ్య జరుగుతున్న వివాదాన్ని చినగదిలి తహసిల్దారు, ఆర్డీఒ కార్యాలయాలకు సమాచారాన్ని అందజేసారు. అంతవరకు ఇరు వర్గాల వారిని స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని సిఐ గోవిందరావు హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి -మధురవాడ : రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జివిఎంసి ఏడోవార్డు నగరంపాలెం, కళానగర్‌కు చెందిన నాగోత ఆనంద్ (31) శుక్రవారం మృతి చెందినట్లు ట్రాఫిక్ ఎస్ఐ ఎం.వెంకటరావు తెలిపారు. ఎఇలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న ఆనంద్, ఈనెల 20న విధులకు వెళుతుండగా మార్గమధ్యలో ఎండాడ పోలీస్‌స్టేషన్ వద్ద లారీ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆనంద్‌ను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృత్యువాత పడ్డాడు. మృతుని భార్య కావ్య ప్రస్తుతం గర్భవతికాగా, కొడుకు ఉన్నారు. కావ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విక్టోరియా ఆసుపత్రిలో సోలార్ ప్లాంటు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పాత నగరంలోని విక్టోరియా (ఘోష) ఆసుపత్రి విద్యుత్ అవసరాలను తీర్చే నిమిత్తం 80 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంటును జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శుక్రవారం ప్రారంభించారు. సిఎస్ఆర్ కింద ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా కంపెనీ ఈ ప్యానళ్లను సమకుర్చగా జిల్లా కలెక్టర్ ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సోలార్ ప్లాంటు ద్వారా నెలకు 8 వేల నుంచి 9 వేల యూనిట్ల విద్యుత్ వస్తుందని, దీని వల్ల ఆసుపత్రిలో ఇక నుంచి విద్యుత్ కొరత సమస్యే ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ యాజమాన్యాన్ని కలెక్టర్ అభినందించారు. ఆ కంపెనీ ద్వారా కెజిహెచ్, ప్రభుత్వ వసతి గృహాలు, ఇతర చోట్ల చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. విక్టోరియా ఆసుపత్రిలో కుర్చీలు కూడా సమకూర్చేందుకు ఈ కంపెనీ ముందుకు రావటం హర్షణీయమన్నారు. అందరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.రవీంద్రనాథ్, ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ హెచ్‌ఆర్ హెడ్ డిఎస్.వర్మ, ఇతర అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల సమస్యలపై మేయర్‌కు వినతి

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : కాంట్రాక్టర్ల సమస్యలపై మార్చి 1వ తేదీ లోపు పరిష్కారం చూపకపోతే జివిఎంసి పరిధిలో జరుగుతున్న అన్ని పనులను ఆపాలని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ చేసిన ఏకగ్రీవ తీర్మాన ప్రతిని శుక్రవారం మేయర్ గొలగాని హరివెంకటకుమారికి క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులు అందజేశారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ద్వారా చేసిన పనులకు ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని చేపట్టిన రూ.25.1 కోట్ల పనులకు, జి-20 కోసం చేసిన పనుల బకాయిలు, బస్సు షెల్టర్ల నిర్మాణాల చెల్లింపుల అంశాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రంధి సాధురావు, ఉపాధ్యక్షులు పిఎస్.ప్రసాద్, పిఎ.రాజు, బి.రామానాయుడు, సలహాదారులు, వీరభద్రరావు, ఆర్ఎన్.నాయుడు, నాగరాజు, పూర్ణచంద్రరావు, ఆడిటర్ ఎస్.రవీంద్ర, జాయింట్ సెక్రటరీ పిల్లా సూరిబాబు, ఎంవి సత్యనారాయణ పాల్గొన్నారు.

అఖిల భారత ప్రధాన ఓడరేవుల కబడ్డీ ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : 39వ అఖిల భారత ప్రధాన ఓడరేవుల కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు అక్కయ్యపాలెంలోని పోర్టు ఇండోర్ స్టేడియంలో శుక్రవారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు పోటీలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలలో ప్రధాన ఓడరేవులకు సంబంధించి 8 టీమ్‌లు పాల్గొంటున్నాయి. క్రీడాకారులు శుక్రవారం కవాతును నిర్వహించారు. అనంతరం అఖిల భారత ప్రధాన ఓడరేవులకు సంబంధించిన కబడ్డీ చాంపియన్ షిప్ క్రీడా పతాకాన్ని అంగముత్తు ఆవిష్కరించారు. అనంతరం అంగముత్తు మాట్లాడుతూ, ప్రధాన ఓడరేవుల ఆధ్వర్యాన ఏటా చాంపియన్ షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయన్నారు. శుక్రవారం మొదటి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు విశాఖపట్నం పోర్టు అథారిటీ, రెండో మ్యాచ్‌లో చెన్నై పోర్టు అథారిటీ విజయం సాధించాయి. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ అధికారులు పిఎల్ స్వామి, పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్, ఆర్గనైజింగ్ కమిటి కార్యదర్శి ఎస్.శివకుమార్, విపిఎస్‌సి పోర్టు విభాగాధిపతులు, పాల్గొన్నారు.

రాజకీయ పెన్షన్ నిలిపేయాలి : వివి.లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : చట్టసభలకు ఎన్నికయ్యే రాజకీయ నాయకుల సేవకులకు ఎటువంటి పెన్షన్ ఇవ్వకూడదని, వారి పదవీకాలం ముగిసిన వెంటనే వారికి చెల్లించే అన్ని రకాల వేతనాలను నిలిపివేయాలని, పెన్షన్ ఉండకూడదని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ అన్నారు. జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద సంఘమిత్ర సోషల్ సర్వీసెస్ అధ్యక్షుడు సూరిబాబు ఆధ్వర్యాన యువకులు మంచి భవిష్యత్తు కోసం పంచ సమస్యలు పరిష్కారం చేయాలని రోజుకు ఒక సమస్యపై చర్చించడానికి అందరూ రావాలని కోరుతూ శాంతియుత దీక్ష నిర్వహిస్తున్నారు.

శుక్రవారంతో ఈ దీక్ష 5వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపేందుకు వచ్చిన వివి.లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడారు. యువకుల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా పాలకులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంతోపాటు దేశ ప్రగతిలో వారు పాల్గొనేలా చూడాలన్నారు. యువకులు బాగుంటేనే దేశం బాగుంటుందని పేర్కొన్నారు. రైతన్న బాగుంటేనే అందరూ బాగుంటారని, అందుకే రైతు సంక్షేమానికి పాలకులు అన్ని రకాల తోడ్పాటు అందివ్వాలని కోరారు. మద్యపానాన్ని నిషేధించాలన్నారు. మహిళలపై లైంగిక దాడులను అరికట్టాలన్నారు. మానవ మృగాలను ఉరి తీయాలని డిమాండ్ చేశారు.

కబ్జాదారుల నుంచి స్థలాన్ని అప్పగించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం హరిపాలెం గ్రామంలో ఉన్న తన స్థలాన్ని కబ్జా చేసి, ఇబ్బంది పెడుతున్న వారి నుంచి రక్షణ కల్పించి, స్థలాన్ని అప్పగించాలని అల్లిపురంలో నివసిస్తున్న జర్నలిస్టు సూరిసెట్టి మల్లేశ్వరరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, హరిపాలెం గ్రామంలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఉందని, దానిని తన కుటుంబ అర్థికావసరాల దృష్ట్యా అమ్మకానికి యత్నించగా అదే గ్రామానికి చెందిన న్యాయవాది శరగడం రామప్పలనాయుడు, వైసిపి జెడ్‌పిటిసి భర్త శరగడం ప్రసాద్, వారి బంధువులు శరగడం సన్యాసి నాయుడు, కర్రి శ్రీనివాస్‌లను తన స్థలం మీదకు ఉసిగొల్పి తాను సొమ్ము బాకీ వున్నట్లు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి తనను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

స్పెషల్ డిఎస్‌సిపై ఆర్డినెన్స్ చేయాలి

- కలెక్టర్‌కు ఆదివాసీ గిరిజన సంఘం వినతి

ప్రజాశక్తి-పాడేరు: ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సిపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చి, జిఒ 3కు చట్టబద్ధత కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మానపడాల్, జిల్లా ఉపాధ్యక్షులు టి.కృష్ణారావు, హుకుంపేట మండల నాయకులు పి.లింగమూర్తి, ఆదివాసీ డిఎస్‌సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ బత్తిరి నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవ 6100 పోస్టులకు డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేస్తే, ఎస్‌టిలకు 1025 పోస్టులకు గాను, ఐదవ షెడ్యూల్ ఏరియాలో 500 పోస్టులు కేటాయించారన్నారు. అయితే పాడేరు ఐటిడిఎ పరిధిలో ఏడు, రంపచోడవరం, చింతూరు. ఏజెన్సీలో 10, సీతంపేట ఏజెన్సీలో ఆరు, విఆర్‌పురంలో 8, మొత్తంగా కేవలం 38 పోస్టులు మాత్రమే కేటాయించడం దుర్మార్గమన్నారు. జిఒ3 రద్దుతో నిరుద్యోగ గిరిజన యువతకు తీవ్రనష్టం జరుగుతోందని, దీనిపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యలంఓ ఏజెన్సీలోని పోస్టులన్నీ జిఒ3కు అనుగుణంగా ఎస్‌టిలతోనే భర్తీకి వీలుగా స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు.

తోటికార్మికులకు స్ఫూర్తిగాశ్రీనివాస్

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి పారిశుధ్యం విభాగం అవుట్ సోర్సింగ్ సూపర్‌వైజర్ దమ్ము శ్రీనివాసరావు విధి నిర్వహణలో తన ప్రత్యేకతను చాటుకుంటూ వస్తున్నాడు. ఇప్పటికే సేవా కార్యక్రమాలతో పలువురి ప్రశంసలు, అభినందనలు అందుకున్న శ్రీనివాసరావు, శుక్రవారం 92వ వార్డు బాపూజీనగర్‌లో గెడ్డలలో పూడికతీత పనుల్లో తానూ ఒక కార్మికునిగా పలుగు పట్టి పాల్గొని, తోటి కార్మికులను ఉత్సాహపరచడంతోపాటు స్ఫూర్తిమంతంగా నిలిచాడు. శ్రీనివాసరావు చొరవను పలువురు అభినందిస్తున్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -పద్మనాభం : టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు కోరాడ రమణ పిలుపునిచ్చారు శుక్రవారం పద్మనాభం జంక్షన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బూత్ కన్వీనర్లు, పార్టీ గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలకు శుక్రవారం కిట్లు పంపిణీ చేశారు. ఐదురోజుల్లో ఇంటింటా అందజేసి ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి కె. దామోదరరావు, టిడిపి మండల అధ్యక్షులు నగేష్‌కుమార్, ఎం.నందీశ్వర్, పైడినాయుడు, పి.శ్రీను, కె.ఎర్రినాయుడు పాల్గొన్నారు.

లలితాదేవికి బంగారు చీర అలంకరణ

ప్రజాశక్తి- సీతమ్మధార : శ్రీలలితాపీఠం 75వ వార్షికోత్సవం సందర్భంగా లలితాదేవి అమ్మవారికి 2 కిలోల బంగారంతో చేయించిన చీరను కుర్తాళం పీఠాధిపతి జగద్గురు సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి ఆవిష్కరించి, అమ్మవారికి అలంకరించారు. భక్తులు, దాతల సహకారంతో ఈ బంగారు చీర చేయించినట్లు పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. శక్తి పీఠాధీశ్వరి మాతా రమ్యానంద భారతి, కుర్తాళం పురోహితులు మాచవోలు రమేష్‌శర్మ, చిట్టిబాబు పాల్గొన్నారు.

త్వరితగతిన స్పందన సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి -పాడేరు : జగనన్నకు చెబుదాం స్పందన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ భావనా విశిష్ట, ఐటిడిఎ పిఒ వి.అభిషేక్‌లతో కలసి స్పందనలో 110 వినతులను స్వీకరించారు. రహదారులు, తాగునీటి సమస్యలపై వినతులు ఎక్కువగా రాగా, సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు డిఆర్‌ఒ లక్ష్మణమూర్తి, ఎస్‌డిసిలు వివి.ఎస్.శర్మ, భవానీ, ఇఇలు రాజు, కె.వేణుగోపాల్, డిపిఒ కొండలరావు, డిఎల్‌పిఒ. పిఎస్.కుమార్, ఎల్‌డిఎం. ఎన్.రవితేజ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్యం

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో గిరిజనులందరికి అందుబాటులో వైద్యం అందుతుందని కండ్రుం పంచాయతీ సర్పంచ్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు కేహరి చెప్పారు. శుక్రవారం కండ్రంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, వైద్య నిపుణులు విజయ్ కుమార్, స్థానిక వైద్యాధికారి పి రాంబాబు, అంబిక పాల్గొన్నారు.

హరిత పెట్టుబడులకు అపార అవకాశాలు

గీతం బిజినెస్ స్కూల్ సదస్సులో నిపుణులు

ప్రజాశక్తి- మధురవాడ : కోవిడ్ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి, సుస్థిర అభివృద్ధికి హరిత టెక్నాలజీలకు ప్రాధాన్యత పెరిగిందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో సుస్థిర ఆర్థిక ప్రగతికి ఫిన్ పోజియం 1.0 పేరిట నిర్వహించిన సదస్సులో ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాజీ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ ఈమంది శంకరరావు మాట్లాడుతూ హరిత పెట్టుబడులకు అపార అవకాశాలు ఏర్పడుతున్నాయన్నారు. వాణిజ్య

సదస్సును ప్రారంభిస్తున్న డాక్టర్ శంకరరావు

రంగంలో హరిత సాంకేతిక పరిజ్ఞానానికి, సంప్రదాయేతర ఇందన వనరుల ఉత్పాదక రంగంలో పెట్టుబడులు ప్రోత్సాహకరంగా ఉన్నాయన్నారు. గ్రీన్ బాండ్, కార్బన్ ట్రేడింగ్‌లకు కేంద్రప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో రూ.11.11లక్షల కోట్లను హరిత ఆర్థిక కార్యకలాపాలకు కేటాయించిందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా. పి.పప్పు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫైనాన్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ షీలా, ఆర్థిక నిపుణులు రాజేష్ సింగ్, కృష్ణకిషోర్, ఎస్.భార్గవ, వేదుల శ్రీధర్, వివిఆర్ రవీంద్ర, ఎమ్.విజయ్‌కిట్టు, ఎస్.శివకుమార్, ఎస్.ఎస్. శశిరేఖ, ఎస్.ఆదిత్యకుమార్ కోఆర్డినేటర్‌లు కె.మధు కిషోర్, డాక్టర్ సిద్దార్థ పాల్గొన్నారు.

ఔషధ గుణాలున్న మొక్కలు నాటివేత

ప్రజాశక్తి -ఆనందపురం: నడింపల్లి సత్యనారాయణ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఎస్‌ఆర్‌ఐటి) కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కణమాంలో వారం రోజులపాటు ప్రత్యేక సేవా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హరిగోపాల్ తెలిపారు. మొదటి రోజు శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఔషధ గుణాలు, ఫలాలిచ్చే మొక్కలను నాటారు. మొక్కలు, నాటి సంరక్షించడంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపల్ డాక్టర్ శంభుప్రసాద్, డైరెక్టర్ రాజమురుగుదాస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులను స్థానిక సర్పంచ్ ఆబోతు అప్పలరాము, గ్రామస్తులు అభినందించారు.

అడుగడుగునా సమస్యల దర్శనం

ప్రజాశక్తి -పద్మనాభం: గ్రామగ్రామానా అపారిశుధ్యం, ఇతరత్రా సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని జనసేన భీమిలి ఇన్చార్జ్ పంచకర్ల సందీప్ మండిపడ్డారు. శుక్రవారం. మండలంలోని చిన్నాపురం, విజయానందపురం, తునివలస, నరసాపురం, పొట్నూరు, రెడ్డిపల్లి, సుంకర పేట, దూపేట, కోరాడ గద్దపేట గ్రామాల్లో జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సమస్యలను సేకరిచంఆరు. శుక్రవారం రాత్రి గద్దపేట గ్రామంలో రాత్రి బస చేశారు.

టిడ్కో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

ప్రజాశక్తి- సీతమ్మధార: జివిఎంసి 45వ వార్డు ఎస్‌ఆర్ నగర్‌లో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ కంపా హనోక్ ఆధ్వర్యంలోఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె రాజురిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పైడి రమణ, ఎపిడి పద్మావతి, నాయకులు హరిపట్నాయక్, ఆదిలక్ష్మి, నాయుడు, నేపాల్ శ్రీను, సన్నీ, బాబూరావు, దుర్గా, గణపతి, మాతేసు, సతీష్, పైడి నాగరాజు, నరసరావు పాల్గొన్నారు

బిఎస్ఎన్ఎల్‌తో 'లెండి' కాలేజీ ఎంఒయు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : లెండి కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం, భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (విశాఖపట్నం) మధ్య టెలికమ్యూనికేషన్ సాంకేతికతపై అవగాహన కుదిరింది. శుక్రవారం ఈ రెండు సంస్థలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ మేనేజర్ డాక్టర్ ఎం.సత్యప్రసాద్ హాజరై 'ఎమర్జింగ్ వైర్లెస్ టెక్నాలజీ ఇన్ టెలికాం సెక్టార్' అంశంపై ప్రసంగించారు. అనంతరం ఈసిఈ విభాగాధిపతి డిఎం.రాజన్‌బాబు మాట్లాడుతూ, టెలికమ్యూనికేషన్ రంగంలో ఆవిష్కరణలు పెంపొందించుటకు కళాశాల యాజమాన్యం, బిఎస్ఎన్ఎల్ చేపట్టబోతున్న కార్యక్రమాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి.రామరెడ్డి, డాక్టర్ ఎం.రాజన్ బాబు, డాక్టర్ ఎస్.శ్రీధర్, డాక్టర్ బి.శ్రీధర్, డాక్టర్ ఎవి.పరాంకుశం, డాక్టర్ డి.నరేష్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిష్టకరణ ప్రముఖులకు సత్కారం

ప్రజాశక్తి- పిఎం.పాలెం: ప్రజా ప్రయోజనాన్ని కాంక్షిస్తూ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శిష్టకరణ ప్రముఖులను ఎపి శిష్టకరణ సంఘం అసోసియేట్ అధ్యక్షులు డొంకాడ అనిల్‌కుమార్ శుక్రవారం ఘనంగా సత్కరించారు. తన నివాసంలో శిష్టకరణ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి, మహిళా విభాగం కార్యదర్శి మండవకురిటి లక్ష్మిలను సన్మానించారు. సత్కారగ్రహీతల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు డొంకాడ వసంత, పి దుర్గాదేవి భవాని, పి సతీపార్వతి పాల్గొన్నారు.

ఓటే యువతకు ఆయుధం

ప్రజాశక్తి-పాడేరు టౌన్: తొలిసారి ఓటు హక్కు పొందిన యువత, రానున్న ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే, పాడేరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి కోరారు. శుక్రవారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు కుమ్మరిపుట్టులోని తన నివాసంలో స్థానిక నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, యువత ఓటును ఆయుధంగా మలచుకుని ప్రస్తుత పాలకులకు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమేలి చిట్టిబాబు, లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ పాల్గొన్నారు.

కాలినడకన అప్పన్న దర్శనానికి ..

ప్రజాశక్తి -గోపాలపట్నం/ పెందుర్తి : సింహాద్రి అప్పన్నను పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు కుటుంబసభ్యులతో శుక్రవారం కాలినడక వెళ్లి దర్శించుకున్నారు. తన తండ్రి మాజీ ఎంపీ స్వర్గీయ అప్పల నరసింహం నుంచి ఆనవాయితీగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని గణబాబు కొనసాగించి, అప్పన్నను దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, దాడి వెంకటరమేష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

ఆకాశవాణి సీనియర్ అనౌన్సర్‌కు అభినందన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : చిట్టి పదాలతో లోతైన భావ వ్యక్తీకరణ ఆవిష్కరించడం డాక్టర్ బండి సత్యనారాయణ ప్రత్యేకత అని ఆకాశవాణి కార్యక్రమ విభాగాధిపతి పివి.రాం గోపాల్ అన్నారు. 36వ ఉమ్మిడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డును బండి సత్యనారాయణకు ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం ప్రాంగణంలో ఆయన్ను అభినందించారు. కార్యనిర్వహక అధికారులు ఇందిర, సంఘమిత్ర, సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టి.దిలీప్‌కుమార్ రెడ్డి, ఎం.వెంకటరమణ, ప్రియాంక, జిఆర్‌ఆర్ఎస్‌వి, ప్రసాద్, శివరాంప్రసాద్ పాల్గొన్నారు. తనను సత్కరించిన ఆకాశవాణి సిబ్బందికి డాక్టర్ బండి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

1107వ రోజుకు 'ఉక్కు' దీక్షలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలో కొనసాగించాలని, లేకుంటే సెయిల్‌లో విలీనం చేయాలని ఉక్కు పోరాట కమిటీ చైర్మన్ ఆదినారాయణ డిమాండ్‌చేశారు. శుక్రవారం కూర్మన్నపాలెం వద్ద 1107 రోజు దీక్షా శిబిరంలో టిపిపి, ఆర్‌ఇడిపిఇఎం, స్టోర్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాణత్యాగాలతో సాధించుకున్న ఉక్కును ప్రయివేటీకరిస్తే చూస్తూ ఊరుకోబోమని, ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లోని ఏకైక పెద్ద కర్మాగారం, విశాఖ ఉక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

వాలంటీర్లకు సేవా అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి -అనకాపల్లి : మండలంలోని తుమ్మపాలలో గ్రామ వాలంటీర్ల వందనంలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను సేవా వజ్ర, సేవా రత్న, సేవ మిత్ర అవార్డులతో ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసిపి ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు పాల్గొన్నారు.

గొలుగొండ: పుత్తడిగైరంపేట గ్రామంలో శుక్రవారం వాలంటీర్లకు వందనంలో వాలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. సర్పంచ్ పత్తి రమణ, ఎంపిటిసి యల్ల లక్ష్మీదుర్గనాయుడు, ఉపసర్పంచ్ పత్తి రాజుబాబు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, సచివాలయ కార్యదర్శి మర్రి రాజబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన లిప్ బృందం

ప్రజాశక్తి- సబ్బవరం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను లిప్ బృందం శుక్రవారం సందర్శించింది. స్టేట్ అబ్బర్వర్ భారతి లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమం 6, 7, 8 తరగతులలో అమలవుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను తరగతులలో పరిశీలించి చక్కని పని తీరును ప్రదర్శించిన ఇంగ్లీషు, సైన్స్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను అభినందించారు. శ్రీకాకుళం డైట్ అధ్యాపకులు త్రినాధరావు, ఎస్ఈఆర్‌టి రామనాధం, ఎంఇఒ-1 లక్ష్మణరావు, హెచ్‌ఎం ఎస్. తిరుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి తీర్థం

ప్రజాశక్తి-సబ్బవరం : ఆదిరెడ్డిపాలెం గ్రామంలో శ్రీఅభయాంజనేయ స్వామి, గణపతి, సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తీర్థం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సబ్బవరం-2 ఎంపిటిసి బైలపూడి దేముడు బాబు, నాయకులు గొంప దేముడు, కొటాన కోటయ్య, కోటాన అప్పారావు, బైలపూడి సత్యం, మడ్డు సూర్యనారాయణ, గొర్లి కనకం, కోటాన దేముడుబాబు, కోటాన కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మోదకొండమ్మ తీర్థం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దేవరాపల్లి : 27న జరగనున్న మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం పోస్టర్‌ను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శుక్రవారం తారువలో ఆవిష్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్ అప్పలరాజు, సభ్యులు దంగేటి సూర్యరావు, సభ్యులు తెలిపారు.

230 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : జై శ్రీ కృష్ణ ఆసుపత్రి హాస్పటల్ 20వ వార్షికోత్సవం సందర్భంగా అచ్యుతాపురంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 230 మంది రోగులకు వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వైద్యులు గొర్లి దామోదర్, ఎస్ సురేష్, లీలబాయ్, ఏ.సుధీర్ వైద్య సేవలు అందించారు

సామాజిక అంశాలపై యువత దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి -గాజువాక : సామాజిక సేవపై నేటి యువత దృష్టి పెట్టాలని పల్లా ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పల్లా కార్తీక్ అన్నారు. శుక్రవారంకొత్త గాజువాక హైస్కూలు ఆవరణలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-3 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఓటు హక్కును బాధ్యతగా పొందాలన్నారు.నడవడిక, మాట తీరు, సాయం చేసే గుణం పెంచుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ కె శివలక్ష్మి, ప్రిన్సిపల్ పి ప్రదీప్ కుమార్, ఎం సత్యప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ ఆర్‌విఆర్ పాత్రుడు, ఎస్ శ్రీను, క్యాంపస్ ఇంచార్జ్ బివిపివి నరసింహమూర్తి, హెచ్‌ఎం కెవి ప్రశాంతి పాల్గొన్నారు హైస్కూలు ప్రాంగణంలో శుభ్రత కార్యక్రమం చేపట్టారు.